నేటి దినపత్రిక
18వ సంవత్సరం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,22 మార్చి 2025
8 పేజీలు

## మెడికల్ షాపులపై
# విజిలెన్స్, డ్రగ్స్ అధికారుల దాడులు
### మూతపడ్డ పలు మందుల దుకాణాలు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా మెడికల్ షాపులపై విజిలెన్స్,డ్రగ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా తాడేపల్లి గూడెంలో పలు మందుల షాపులపై అధికారు లు దాడులు చేశారు. సమాచారం తెలుసుకున్న పలు మందుల షాపుల యజమానులు దుకాణాలు మూసివేసి వెళ్ళిపోయారు. ఈ నేపథ్యంలో స్థానిక బ్రిడ్జి వద్ద ఉన్న పోర్టుకేట్

- తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి సహాయనిధి
# పేదలకు వరం



- 83మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద రూ.47.14 లక్షల విలువైన చెక్కులు పంపిణీ
- లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర మంత్రి పార్థసారథి



**నూజివీడు,మార్చి21,మేజర్‌న్యూస్ :** అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం నూజివీడుపార్టీ కార్యాలయంలో 83మంది లబ్ధిదారులకు రూ. 47. 14 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్బంధువునిగా ఆదుకుంటుందన్నారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మొదటి విడతలో161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారన్నారు. ఈ తొలి విడతలో సీఎంఆర్ఎఫ్,దేవాదాయ, విద్యుత్‌శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, మున్సిపల్‌శాఖలలోని సేవలను చేరవేస్తుందని పేర్కొన్నారు.నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన

- తరువాయి 2లో..

## ఎల్ఐసి ఏజెంట్ల ఆర్థిక
# భద్రతకు భరోసా కల్పించాలి

### కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి
### లోక్ సభ స్పీకర్‌కు నివేదిక అందజేత

**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి ఏజెంట్ల భద్రత,బీమా రంగ స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కమీషన్ మార్పులను రద్దు చేస్తూ, ఏజెంట్ల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈమేరకు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు శుక్రవారం నివేదిక సమర్పించారు. కోట్లాది మంది భారత ప్రజల భవిష్యత్ కు ఆర్థిక భద్రత కల్పిస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని, లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉన్న 14.4 లక్షల మంది ఏజెంట్లు రూ.44.31 లక్షల కోట్ల లైఫ్ ఫండ్, రూ.52.85 లక్షల కోట్ల జీవిత బీమా సంస్థ ఆస్తులకు విశేషంగా సహకరిస్తున్నారని,

- తరువాయి 2లో..

## అత్యాచారం,హత్యకేసులో
# నలుగురు ముద్దాయిలకు జీవిత ఖైదు



**ఏలూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** అత్యాచారం, హత్య కేసులో నలుగురు ముద్దాయిలకు జీవితఖైదు విధించిన ఫోక్సో కోర్టు.జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం విలేకరులకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే ఏలూరు జిల్లా తడికలపూడి మండలం, జీలకర్ర గూడెం గ్రామం సమీపంలోని గుంటుపల్లి గుహల ప్రదేశంలో 2019 ఫిబ్రవరి 24వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో మృతురాలైన మైనర్ బాలిక తన ప్రియుడితో కలిసి ఉంది. ఇదే అద నుగా భావించి అనేక కేసుల్లో నిందితులు, నేరాలకు అలవాటు పడి ఈకేసులో ఏ వన్ ముద్దాయిగా ఉన్న పోతునూరి రాజు అలియాస్ అంకారావు మరొక ముగ్గురు స్నేహితులతో కలిసి పథకం ప్రకారం సమీపంలో అక్కడ ఉన్న పొదల్లో దాక్కు ని ఉన్నారు. అనంతరం మృతురాలు తన ప్రియుడు అక్కడ ఉండగా వారు కత్తి, కర్రలతో బెదిరించి డబ్బులు విలువైన వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతురాలి ప్రియుడు ప్రతిఘటించడంతో ఏ వన్ ముద్దాయి అయిన రాజు అతనిపై దాడిచేసి తీవ్ర గాయాలు కలిగించగా ఆ తర్వాత మృతురాలిపై బలవంతంగా లైంగిక దాడి చేసి, తలపై కొట్టి హత్య చేయడం జరిగింది. మిగిలిన ముద్దాయిలు అందరూ నేరస్థలంలోకి ఎవరూ రాకుండా పహారాచేసి ఏ వన్ ముద్దాయికి సహకరించడం జరిగిందని పోలీసుల విచారణలో వెల్లడించారు. నిందితులందరూ బాధితుల నుంచి 600 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, వెండి పట్టీలను దోచుకుని ఘటనాస్థలం నుండి పరారయ్యారు. మరణించిన బాధితురాలు తండ్రి మునిరత్నం ఫిర్యాదు మేరకు

- తరువాయి 2లో..

## కోత యంత్ర ప్రమాదంలో
# వ్యవసాయ కూలీ మృతి

- మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్తుల ధర్నా
- ప్రైవేట్ ఆసుపత్రి నుండి మృతదేహాన్ని ఇంటికి తరలిస్తుండగా పోలీసులు నిలిపివేత
- సుమారు మూడు గంటలపాటు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్..తమకు న్యాయం చేయాలంటూ నిరసన





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ పనులకు కూలిపనికివెళ్లికోతయంత్రం ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృత్యువాత పడ్డాడు. ముదినేపల్లి మండలం సంకర్షణపురం గ్రామానికి చెందిన ముత్యాల చక్రవర్తి (30) ఉదయం కూలి పనికి వెళ్లిన వ్యక్తి ప్రమాదానికి గురి కావడంతో గుడివాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈక్రమంలో మృతుని కుటుంబసభ్యులుమృత దేహాన్ని ఆటోలో ముదినేపల్లి తీసుకువస్తుండగా కోదూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో వివాదం ముదిరింది. దీంతో ఆగ్రహించిన మృతిని బంధువులు గ్రామస్తులు మూకుమ్మడిగా రహదారిపై బైఠాయించి తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పోలీసులు ప్రేక్షక

- తరువాయి 2లో..

# మహిళలు,పిల్లల సంరక్షణకు మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య అమలు

**– ఎంపీ పుట్టా మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**



**దిల్లీ/ ఏలూరు,మేజర్ న్యూస్:** మహిళా ,శిశు కౌన్సెలింగ్ కేంద్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు గత ఐదేళ్లలో కేటాయించిన నిధులు, ఏపీతో పాటు ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న మహిళా,శిశు కౌన్సెలింగ్ కేంద్రాల సంఖ్య, మహిళా,శిశు మానసిక నిపుణులు, థెరపిస్ట్లు ,సైకియాట్రిస్ట్ల పోస్టుల సంఖ్య, కౌన్సెలింగ్ కేంద్రాలలో ఖాళీల వివరాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా ,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ శుక్రవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. హింసకు గురై కష్టాల్లో ఉన్న మహిళలకు వన్ స్టాప్ సెంటర్లు అండగా నిలిచి సహాయాన్ని అందిస్తాయని, నిరుపేద మహిళలకు వైద్య సహాయం, న్యాయ సహాయం, తాత్కాలిక ఆశ్రయం, పోలీసు సహాయం, మానసిక సామాజిక కౌన్సెలింగ్ వంటి సేవలు అందుతాయని, నేరాల రేటు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒకటి, అవసరమైతే అదనంగా మరొక ఓ.ఎస్.సి ఏర్పాటు చేస్తారని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 894 ఓ.ఎస్.సిలకు గాను, ఆంధ్రప్రదేశ్లో 26, ఏలూరు జిల్లాలో ఒకటి చొప్పున ఉన్నాయని, గత ఐదేళ్లలో వన్ స్టాప్ సెంటర్ల కోసం రూ.13.94 కోట్లు విడుదల చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖ 'మిషన్ వాత్సల్య' పేరిట కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని, సంరక్షణ సేవలు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేర్ సేవలు రెండింటినీ కలిగి ఉంటుందని, పునరావాస చర్యగా పిల్లల సంరక్షణ సంస్థల ద్వారా సంస్థాగత సంరక్షణ అందించబడుతుందని, వయస్సుకు తగిన విద్య, వృత్తిపరమైన శిక్షణ,వినోదం,ఆరోగ్య సంరక్షణ, కౌన్సెలింగ్ మొదలైన వాటికి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో కౌన్సిలింగ్ సదుపాయం ఉంటుందని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

# శరవేగంగా పుల్లవ డ్రైన్ పనులు



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు గత కొద్ది రోజులుగా జరుగుతున్న పుల్లవ డ్రైన్ శుభ్రత పనుల్లో భాగంగా కైకలూరు మండలం పల్లివాడ, భుజబలపట్నం గ్రామాల మధ్య పూడిక తీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత వర్షాకాల సమయములో డ్రైన్‌లో చెత్త పేరుకుపోయి నీరు దిగువకి వెళ్లకపోవటంతో ఆ ప్రాంతంలో ఆక్వా చెరువులు ముంపు బారిన పడి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మళ్లీ అదే పరిస్థితి ఉత్పన్నం అవ్వకుండా యంత్రాల సాయంతో గుర్రపు డెక్క,కిక్కెరసాను తొలగిస్తున్నారు.ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పరిశీలిస్తున్న డిసి చైర్మన్ పుత్తూరు వాసురాజు డ్రైన్ అభివృద్ధి కమిటీ సభ్యులు సుధాకర్ పసలపూడి నాని గ్రామ రైతులు చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ, విక్రయాలను సహించేది లేదు



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అమాయకుల ప్రాణాలకు ముప్పు తెచ్చే నాటు సారా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్ అన్నారు. శుక్రవారం బందం చర్లలో నవోదయం-2 నాటుసారా నిర్మూలన దిశగా ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాటు సారా వల్ల కలిగే నష్టాలు అనర్థాలు ప్రజలకు వివరించారు. సారా నిర్మూలనకు తమతోపాటు ప్రజలు సహకరించాలని కోరారు.

తహసిల్దార్ సాయిబాబా మాట్లాడుతూ సారా తయారు చేసే వారితో పాటు విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, రెవెన్యూ, తోపాటు సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# విమర్శలకు తావులేని జాబితా ఉండాలి



**– లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై ఎమ్మెల్యే ప్రభాకర్ ఆదేశం**

**పెదవేగి, మేజర్ న్యూస్:** లబ్దిదారుల ఎంపికలో విమర్శలకు తావులేకుండా జాబితాను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి కల అన్నారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఏర్పాటు లక్ష్యంగా పనులు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమయంలో పార్టీలకతీతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని, పేదరికమే అర్హతతప్ప పార్టీ కాదనే సత్యాన్ని గుర్తించాలని ఆయన తెలిపారు. అర్హులైన పేదల వివరాలు నమోదు చేసే క్రమంలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా పారదర్శకంగావివరాలు నమోదు చేయాలని ఆయన గృహ నిర్మాణశాఖాధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను పునరావృతం..కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జాబితాలో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్మాణంలో ఉన్న ముందు ఫోటోలు దింపి, ఇల్లు ఉన్నవారికే మళ్లీమళ్లీ ఇళ్లను మంజూరు చేసి,పేదలకు నీడలేకుండా చేశారని,అలాంటి వాటికి తావులేకుండా,ఎటువంటి ఒత్తిళ్లను పట్టించుకోకుండా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని ప్రభాకర్ సూచించారు.

## మెడికల్ షాపులపై విజిలెన్స్, డ్రగ్స్ అధికారుల దాడులు

మొదటిపేజి తరువాయి

డ్రగ్ హౌస్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో షాపు లైసెన్సు, నిషేధిత మందుల విక్రయాలు, జీఎస్టీ చెల్లింపులు ఇతర అంశాలపై ఆరా తీసినట్లు తెలుస్తుంది. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ శివరామకృష్ణ డ్రగ్ ఇన్స్పెక్టర్ అబుదాబి ఆలీ పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

మొదటిపేజి తరువాయి

తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సకల సదుపాయాలు కల్పించామని, అదునాతన మౌలిక సదుపాయాలు కల్పించామని, పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో ప్రతీ ఆస్పత్రిలో నైపుణ్యం కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రజలంతా వారియొక్క వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు డబ్బులు లేక నాణ్యమైన వైద్యానికి దూరంకాకూడదని ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, గత 3 నెలల క్రితం డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే వెంటనే ముఖ్యమంత్రి సహాయనిది నుండి డబ్బులు అందజేసే బాధ్యత నాది అన్నారు, పేద వాడి పూర్తి ఆరోగ్య బాధ్యత కూటమి ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఎల్ఐసి ఏజెంట్ల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించాలి

మొదటిపేజి తరువాయి

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల తీసుకొచ్చిన మార్గదర్శకాల వల్ల ఎల్ఐసి ఏజెంట్ల జీవనోపాధిని ప్రశ్నార్థకంగా మార్చిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.కొత్త నిబంధనల ప్రకారం పాలసీదారులు తమ పాలసీలను రెండేళ్లకే సరెండర్ చేయడానికి ప్రోత్సహించే విధంగా ఉన్నాయని, దీని వల్ల దీర్ఘకాలిక బంధం దెబ్బతింటుందని, ఐఆర్డిఏఐ స్పష్టమైన కమీషన్ మార్గదర్శ కాలను రూపొందించకుండా అధికారాలను బీమా కంపెనీలకు అప్పగించడం ద్వారా ఏర్పడే అసమానతల వల్ల ఏజెంట్ల ఆర్థిక భద్రత దెబ్బతింటోందని, కమిషన్ మార్చడం వల్ల మొదటి సంవత్సరపు ఆదాయం తగ్గి, చెల్లింపులు ఆరేళ్లకు పొడిగించడం ద్వారా ఏజెంట్లపై మరింత భారం పడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు.కొత్తగాతీసుకొచ్చిన మార్గదర్శకాలవల్ల పాలసీ కొనసాగింపు రేటు తగ్గిందని, 2010లో 4.4% ఉన్న ఈ రేటు 2023లో 3%కు పడిపోయిందని, ఏజెంట్ల తగ్గుదలతో బీమా రంగ స్థిరత్వం మరింత దెబ్బతింటోందని ఎంపీ తన నివేదికలో వివరించారు.

## అత్యాచారం,హత్యకేసులో నలుగురు ముద్దాయిలకు జీవిత ఖైదు

మొదటిపేజి తరువాయి

కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా పోక్సో న్యాయమూర్తి ఉమా సునంద ముద్దాయిలకు జీవిత ఖైదు విధించారు.బాధిత మృతురాలు కుటుంబానికి మూడు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని గాయపడిన డి.నవీన్ కుమార్ కు తగిన పరిహారం అందించేందుకు ఏలూరు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీకి పంపించడం జరిగిందని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్ మీడియా సమావేశంలో వివరించారు.

## కోత యంత్ర ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృతి

మొదటిపేజి తరువాయి

పాత్ర వహించడంతో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు బంద్ అయ్యాయని వాహనదారులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. సుమారు 3 గంటలు ఈ వ్యవహారం కొలిక్కిరాలేదు. కోత యంత్రంపై డ్రైవర్‌ను మార్చినట్లు వారు ఆరోపిస్తు న్నారు.ఈ లోపు నాయకులురంగప్రవేశంతో పంచాయి ఁతీ పోలీస్ స్టేషన్‌కు చేరింది.ఈ సంఘటనపై కేసు నమోదు కావలసి ఉంది .మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# మెగాస్టార్ చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం పట్ల హర్షం





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఎప్పటికీ నిత్య విద్యార్థిగా అలసిపోని శ్రమజీవిగా కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచే ఆపద్బాంధవుడిగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి అని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్ప నాయుడు తెలిపారు.

స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినిమా రంగంలో తన ప్రతిభతో ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్న చిరంజీవి సేవా కార్యక్రమాలతో సమాజానికి అహర్నిశలు సేవలు అందిస్తూ, యుకె పార్లమెంటులో జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం,ఆయన చేసిన విశేష కృషికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం లభించిందని రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర సీమను శాసించిన చిరంజీవి వెండితెర బాసుగా మారి కోట్లాదిమంది అభిమానాన్ని చూరగొన్నారన్నారు.

సినీ ప్రస్థానంలోనే కాక, సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చూపిన నిబద్ధత, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. అభిమానులు తనను అభిమానించటమే కాదు, ప్రజలకు ఆపన్న హస్తం అందించాలని చిరంజీవి ఆశిస్తారని ఆయన వెల్లడించారు మెగా అభిమానుల్లో సేవ స్ఫూర్తిని నింపి నడిపించే దీపం చిరంజీవి. ఆయన సైతం కేవలం హీరో గానే కాదు, సామాజిక సేవలోనూ ముందుంటారని వెల్లడించారు. జన సైనికులు,మెగా అభిమానులు,మెగాస్టార్ చిరంజీవి జనసేన అధినేత పవన్ కళ్యాణ్,ఎమ్మెల్సీ నాగబాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేయాలని మెగా అభిమానిగా పిలుపు నిస్తున్నామని అన్నారు.

# సర్వేలు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో శుక్రవారం వర్క్ ఫ్రం హోం, మిస్సింగ్ సిటిజన్స్,ఎన్ పిసిఐ,ఈ కేవైసీ, పిల్లల ఆధార్ నమోదు, జియో ట్యాగింగ్, అంశాలపై మండల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఫైల్స్ పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీోలు ప్రతిరోజు సమీక్షించాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఇంకను 10,748 వేల మంది పిల్లలు ఆధార్ నమోదు కాలేదని సత్వరమే ఆధార్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వర్క్ ఫ్రం హోం సర్వే పురోగతి చాలా తక్కువ ఉందని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ సిటిజన్స్ డేటాలో 16,984 మంది వివరాలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు నమోదు చేయాలని తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ వెలుపల నివసిస్తున్న 58,062 మంది డేటాను సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుచున్న లబ్ధిదారుల అకౌంట్లను ఎన్ పిసిఐ బ్యాంకు లింకేజి ఇంకా పూర్తి చేయవలసిన 2,02,954 అక్కౌంట్ ల అనుసంధానాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు.అసంఘటిత కార్మికులకు ప్రయోజనాలను కల్పించేందుకు ఈశ్రమ పోర్టర్ నందు నూరు శాతం కార్మికుల నమోదును పూర్తి చేయాలన్నారు.

## ఆటోలు తనిఖీ

### - భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు





ఏలూరు, మేజర్ న్యూస్ : ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం ఆదేశాల మేరకు శుక్రవారం ఏలూరు పట్టణంలో వాహన తనిఖీ అధికారులు ఆటో రిక్షాలను తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో 45 పైగా ఆటో రిక్షాల్లోని లౌడ్ స్పీకర్ల కనెక్షన్లను తొలగించారు. వాహనాలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి లైట్లు తీయించివేశారు. ఆటోలకు అదనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి లైట్లు వలన ఎదురుగా వచ్చే వాహన చోదకులకు ఇబ్బంది కలుగుతుందని,ఆటో రిక్షా లోని లౌడ్ స్పీకర్లు నుంచి వెలువడే అధిక ధ్వని ప్రయాణికులకు అసౌకర్యానికి గురిచేస్తుందని డిటిసి తెలిపారు రహదారి భద్రత నియమాలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వాహన తనిఖీ అధికారులు రమేష్ బాబు జగదీష్ పాల్గొన్నారు

# విద్యార్థులు వివిధ విభాగాల్లో కూడా రాణిస్తుండటం అభినందనీయం

### - ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి రమణారావు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు వివిధ విభాగాల్లో రాణిస్తుండటం అభినందనీయమని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు కొనియాడారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను ఏటా గుర్తించి వారిని బరోడా అచ్చీవర్స్ అవార్డులతో సత్కరించటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా 2021-25 కి సంబంధించి ఏపీ నిట్ లో బీటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న కలిదిండి పవన్ తేజ సత్య వర్మను (బెస్ట్ ఇన్ ఆకడమిక్స్ ), తుమ్మూరి మంజునాథ్ ను (బెస్ట్ ఇన్ స్పోర్ట్స్) ఏపీ నిట్‌లో 7, ఆలిండియా ఇంటర్ ఎన్ఐటి పోటీల్లో 4 పతకాలు), ఎస్.హర్షిత్ ను (బెస్ట్ ఇన్ అల్ రౌండర్ ఎక్స్ లెన్స్, టెక్రియా, టెడ్ ఎక్స్, టెక్నికల్ ఈవెంట్స్) ఎంపిక చేశారు. వారికి ప్రొఫెసర్ రమణారావు శుక్రవారం బరోడా అచ్చీవర్స్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించటంతో పాటు ఒక్కొక్కరికి రూ 31 వేలు చొప్పున ముగ్గురికి మొత్తం రూ 93 వేలు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమణారావు మాట్లాడుతూ తమ విద్యా సంస్థకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ విభాగాల్లో అద్వితీయ ప్రతిభా పాటవాలను ప్రదర్శించటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ రీజనల్ హెడ్ (విజయవాడ) చింతలపూడి శ్రీనివాసులు, రీజనల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రాహుల్ ఖాజా, బ్యాంక్ ఆఫ్ బరోడా పెడతాడేపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం.కేదారి, ప్రయార్టీ సెక్టార్ ఇంచార్జ్ ప్రదీప్,డీన్‌లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జయరామ్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మందుల షాపులపై విజిలెన్స్ దాడులు



**తణుకు,మేజర్ న్యూస్ :** విజిలెన్స్ జిల్లా ఎస్పీ శ్రీరామ్ బాబు ఆదేశాల మేరకు తణుకులోనే మెడికల్ షాపుల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్, ఈగల్, ఔషధ నియంత్రణ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల్లో పెద్ద ఎత్తున గర్భ విచ్ఛిత్తి మాత్రలతో పాటు నిద్ర మాత్రలు, నిషేధిత మందులను గుర్తించారు. విజిలెన్స్ ఎస్ఐ సీతారాం, డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, ఈగల్ ఇన్స్పెక్టర్ సూర్య మోహన్, సిఐ రాంబాబు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 13న గురుకుల విద్యాలయాలలో ప్రవేశ పరీక్ష

**పెదపాడు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో (డా.బి. ఆర్.అంబేద్కర్ గురుకులాలు ) 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి,ఇంటర్ మొదటి సం. ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల కాగా, ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 13తో ముగిసింది. గతంలో ఈ ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్-6 గా ప్రకటించగా, ప్రస్తుతం పరీక్ష ను ఏప్రిల్-13వ తేదీకి వాయిదా వేయడం జరిగింది. ఏప్రిల్-13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థులకు,మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును.హాల్‌టికెట్స్ https://apbragcet.apcfss.in ఈ వెబ్సైటు ద్వారా పొందగలరు.

# అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన కమిషనర్



ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు ఇండోర్ స్టేడియం నందు ఉన్న అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అన్న క్యాంటీన్ ద్వారా అందించే నాణ్యమైన ఆహారాన్ని పరిశీలన చేశారు.

## గౌడ భవన్ స్థలానికి త్వరితగతిన అనుమతి ఇవ్వండి

### - బిసి శాఖ మంత్రి సవితకు టిడిపి నేత డా.శేషు,బిసి నేతలు వినతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ద్వారకా తిరుమలలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజకవర్గంలోని గౌడ, శెట్టి బలిజ, నాయి బ్రాహ్మణ కులాలకు భవనాలను ఏర్పాటు చేసుకోవడానికి ద్వారకాతిరుమలలో ఒక్కో సామాజిక వర్గానికి 50 సెంట్లు కేటాయింపు చేసేలా చర్యలు చేపట్టి ప్రభుత్వాన్ని కోరుతూ స్థలాలు కేటాయించారు. వాటికి సంబంధించిన ఫైల్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ నుంచి అనుమతులు కలెక్టర్ కార్యాలయంకు రావాల్సి ఉండగా వాటిని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారత గౌడ సంఘం అధ్యక్షుడు,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషుతో కలిసి ద్వారకాతిరుమల మండల బిసి నేతలు మంత్రి సవితమ్మను శుక్రవారం అమరావతి లోని మంత్రి వారి కార్యాలయంలో కలిసి విజ్ఞాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే కలెక్టర్ కార్యాలయానికి లేఖ పంపించడం జరిగింది అని వీలైనంత త్వరలోదానికిఅనుమతి వచ్చేలా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది అని దాసరి శేషు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి ముఖ్య నాయకులు బిసి నేతలు మిడతా రామకృష్ణ గౌడ్, రూపేష్ కుమార్, బొట్ల సాయి, మిడతా లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రూపేష్ కుమార్ మంత్రి సవితమ్మకు ద్వారకా తిరుమల తీర్థ ప్రసాదం అందజేశారు.

# ప్రగడవరంలో తాగునీటి పైపులైన్ పూర్తి





– యుద్ధ ప్రాతిపదికన కరెంటు స్తంభాలు ఏర్పాటు

– ఎంపీ పుట్టా మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** గొంతెండి పోతుంది.. గుక్కెడు నీళ్లు ఇప్పించి దాహార్తి తీర్చండి మహాప్రభో....అంటూ ఆ ఊరి ప్రజలు వేడుకున్నా ఐదేళ్ల పాటు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మహిళల గోడు విన్న వెంటనే పరిష్కారం చూపించి ప్రజల మన్ననలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఇటీవల చింతలపూడి నియోజకవర్గంలో ఎంపీ పర్యటన సందర్భంగా ప్రగడవరం గ్రామానికి చెందిన మహిళలు తాగునీటి కోసం తాము పడుతున్న ఇబ్బందులను విన్నవించారు. బిందెడు నీటి కోసం పడరాని పాట్లు పడుతూ తాగునీటి కోసం అలమటిస్తున్నామని మహిళలు ఎంపీ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం స్పందించిన ఎంపీ పైపులైన్ వేసి సమస్య పరిష్కరించాలని స్థానిక నాయకులకు సూచించారు. ఎంపి సూచనల మేరకు అప్రమత్తమైన స్థానిక నాయకులు పైపులైన్ ఏర్పాటు పూర్తి చేసి తాగునీటిని అందించడం ప్రారంభించారు. దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్య ఎంపీ దృష్టికి తీసుకెళ్లగానే పరిష్కరించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ గోడు ఆలకించి తాగునీటిని అందించడానికి చొరవ చూపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రగడవరంలోని తమ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీకి మహిళలు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎంపీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిస్కం అధికారులను ఆదేశించారు. ఎంపీ సూచనల మేరకు డిస్కం అధికారులు గ్రామంలో పర్యటించి, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అంచనాలు తయారు చేశారు. యుద్ధ ప్రాతిపదికన 32 కరెంటు స్తంభాలను తీసుకువచ్చి కాలనీ వరకు నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసి కరెంటు సదుపాయం కల్పించారు. ఎంపీకి తాము చెప్పిన రెండు సమస్యలు పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎండ తీవ్రత నుండి ప్రజల రక్షణకు మందస్తు చర్యలు

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రోజురోజుకీ పెరుగుతున్న ఎండ తీవ్రత నుండి రక్షణ పొందేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాటాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్ స్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల మధ్య ఎవరు ఎండలో తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో వళ్ళు తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు అందజేయాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మతు పనుల్లో 99.27 శాతం లక్ష్యసాధన

– వీడియో కాన్ఫరెన్స్‌లో డీప్యూటీ సిఎం పవన్‌కు వివరించిన జిల్లా కలెక్టర్




**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని మండలాల్లో 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించి, నేటికి 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి 99.27 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు సిమెంట్ రోడ్లు,గోకుల్ షెడ్లు,ఫారం పాండ్స్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధించిన అధికారులతో కలసి పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు మొదలుపెట్టి ఇప్పటివరకు 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు నిర్మించి 99.27 శాతం పనులును పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉండటంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఈరోజు వరకు ఒక లక్ష 1,977 కుటుంబాలకు చెందిన ఒకలక్ష 46,780 మందికి 36 లక్షల 45,149 పనిదినాలు కల్పించగా 3,397 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 950 గోకులం షెడ్లు మంజూరు అయి పనులు చేపట్టగా ఇప్పటివరకు 354 గోకులం షెడ్లు పనులు పూర్తి పూర్తి అయ్యాయన్నారు. 556 గోకులంషెడ్లు పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ డా.కెసిహెచ్ అప్పారావు,పంచాయతీరాజ్ ఎస్ఇ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## హాజ్ యాత్రికులుకు ఎంబార్ కేషాన్ వసతి కల్పించాలి

– జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు అజాద్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గన్నవరం విమానాశ్రయం నుండి హాజ్ యాత్రికుల కోసం ఎంబార్కేషన్ వసతి కల్పించాలి అని జిల్లా ముస్లిం మైనారిటీ నాయకుడు ఎస్‌కె.అజాద్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

శుక్రవారం చింతలపూడిలో ఆయన మాట్లాడుతూ హాజ్ యాత్రికులు హజ్‌యాత్ర చేయడానికి విజయ వాడ నుండి సౌకర్యంగా ఉంటుంది అని,మన రాష్ట్రం నుండి వెళ్ళే వారికి ఎంబార్ కేషన్ వసతి నీ తీసివేయడం ముస్లిం లకు అన్యాయం చేసినట్లే అని అన్నారు. వెంటనే రాష్ట్రం ప్రభుత్వం, రాష్ట్రానికి చెందిన పౌర విమాన సహాయ శాఖ మంత్రి రామోహన్ నాయుడు స్పందించి హజ్ యాత్రికులుకు ఎంబార్ కేషన్ వసతి కల్పించాలి అని కోరారు.

దీనిపై కేంద్రం పునః ఆలోచన చేయాలని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగాచేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రాక్టర్ ఢీకొని ముగ్గురు యువతులకు తీవ్ర గాయాలు



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఏలూరుకు చెందిన ముగ్గురు యువతులు స్కూటీపై తిరువూరు వెళుతూ ఉండగా ట్రాక్టర్ ఢీకొని వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సకు స్థానికులు తరిలించారు.

ఆ తర్వత మెరుగైన వైద్య నిమిత్తం విజయవాడ తరలించారు.

## ప్రజా చైతన్యయాత్రను జయప్రదంచేయండి

– సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి రవి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలో ఈనెల 23, 24, 25 తేదీలలో ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఏ రవి ప్రకటించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ మండలంలో దీర్ఘకాలికంగా నిలిచిన సమస్యలు పరిష్కార దిశగా ఈ ప్రజా చైతన్య యాత్ర చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి మధ్యలో ఉన్న వాగు వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆయుధ కర్మాగారం నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని,1/70 చట్టం ద్వారా సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి నిత్యం అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల తాటాకులగూడెం గ్రామంలో గంధం బోసు పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో బోసు తీవ్రంగా గాయపడి మృతి చెందాడు.ఆయనమృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు చిట్టి బొమ్మ కొండలరావు,సిరిబత్తుల సీతారామయ్య, కారం దుర్గ, తెల్లం శంకరుడు, గుడేల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అలరిస్తున్న హస్త కళల వస్తువులు






నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్: కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ ఇంటర్నేషనల్ లేసు ట్రేడ్ సెంటర్లో ప్రారంభమైన హస్త కళల ఎక్స్పో స్టాల్స్ అందరినీ అలరిస్తున్నాయి. శుక్రవారం దేశంలోని జమ్మూ కాశ్మీర్, అస్సాం, గుజరాత్, వెస్ట్ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు చెందిన 80 స్టాల్స్ ఏర్పాటు చేశారు. పిల్లల ఆట వస్తువుల దగ్గర నుండి గృహోపకరణాలు, బట్టలు, బ్యాగులు ఆ రాష్ట్రాల్లో సంప్రదాయంగా తయారు చేసే వస్తువులను ఈ స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. మొదటిరోజు నరసాపురం ప్రాంతం నుండిఅనేక మంది వచ్చి తిలకించి వస్తువులను కొనుగోలు చేశారు. ఐ ఎల్ టి సి కన్వీనర్ కలవకలను నాగ తులసీరావ్ తెలిపారు. 12 ఏళ్ల క్రితం ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేశామని, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సాంప్రదాయంగా వాడే పనిముట్లు మన ప్రాంతం తీసుకువచ్చి ప్రదర్శనతో పాటు అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నరసాపురం ప్రాంతంలో తయారుచేసే లేసు అల్లికలకు కూడా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చి స్టాల్స్ నిర్వహిస్తున్న వ్యక్తులతో భాషాపరమైన ఇబ్బందులు రాకుండా కొంతమంది అవసరమైన వారికి తెలుగులో చెప్పేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా స్టాల్స్ ను తిలకించి, వినియోగించుకోవాలన్నారు. అడ్డగ ల్ల బాబు, రాకేష్ తదితరులు స్టాల్సు తిలకించారు. తులసీరావ్ స్టాల్స్‌ను పరిశీలించి, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈనెల 25 వరకు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఉదయం 11గంటల నుండి రాత్రి8 గంటల వరకు స్టాల్స్ ఉంటాయని, పిల్లలు ఆడుకునేందుకు అనేక రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేస్తామన్నారు. వీటితోపాటు ఫుడ్ కోర్ట్ కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లు

## ఉన్నత పాఠశాలలో శిక్షణ నిచ్చిన స్వర్ణాంధ్ర విద్యార్థులు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని సీతారామపురంలో గల స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలకు చెందిన విద్యార్థులు యిటీవల కానూరు పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమములో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తముగా 341 కాలేజీల నుంచి 31 మందిసిబ్బంది, 155 మంది విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ మెంటర్లు సేవలు అందించినారు. వారిని ఘనముగా సత్కరించినారు.ఇంజనీరింగ్ కాలేజీల సిబ్బంది, విద్యార్థులు సమీపములో ఉన్న ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానములో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఏ.పి ఉన్నత విద్యా మండలి, బే కన్సర్వేషన్ డెవలప్ మెంట్ కమీషన్ (బి.సి.డి.సి), యునిసెఫ్ సహకారముతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో యునిసెఫ్ ఇండియా చీపి ఆఫీసర్ జెలాలెమ్ బి.టఫేస్సే, సమగ్ర శిక్ష రాష్ట్ర అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.ఆర్.ప్రసన్న కుమార్, నీటి ఆయోగ్ ప్రోగ్రామ్ మేనేజర్ ప్రతీక్ దేశ్ ముఖ్,బి.సి.డి.ఐ కార్యదర్శి ప్రొఫెసర్ ఏం.ఎల్.ఎస్.దేవకుమార్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమములో స్వర్ణాంధ్ర కళాశాలకు ఏ.టి.ఎల్. మెంటర్ షిప్ ప్రోగ్రామ్ రికగ్నైజేషన్ ఆఫ్ ఏటిఎల్ మెంటర్ ఇనిస్టిట్యూషన్ గా స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) గుర్తింపు లభించినది. స్వర్ణాంధ్ర కాలేజీ ఎన్.ఎస్.ఎస్. డిపార్ట్ మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.మాణిక్యాలరావుకు ఏప్రియేషన్ సర్టిఫికేట్ అందజేసినారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమములో కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి కె.వి.స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.యస్.సురేష్ కుమార్, ఉపప్రిన్సిపాల్ డా.ఏ.గోపీ చంద్,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూడాలి

– ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ






ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : గర్భస్థలింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చూడాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ సమావేశం హాల్లో రాష్ట్ర ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన గర్భస్థలింగ నిర్ధరణ చట్టం అమలుపై ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశువును కాపాడవలసిన బాధ్యత అందరిపైన ఉంద న్నారు. వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ , రెవిన్యూ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఈ చట్టాన్ని అమలు జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పిసి పిఎన్డిటి చట్టం అమలు తీరు , స్కానింగ్ కేంద్రాలు , రిజిస్ట్రేషన్ రెన్యూవల్ , డెకాయ్ ఆపరేషన్ , ఆకస్మిక తనిఖీలను ఎన్జీవోల ప్రతినిధుల సమన్వయంతో చేయాల న్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ జె ఎస్ సుభాని, ఎంపీడీవో వై రామకృష్ణ, పిహెచ్సి వైద్యులు శాంతిశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది





– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణ అభివృద్ధిలో దాతలు సహకారం మరువలేనిదని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. లోతట్టుగా ఉన్న ప్రాంగణాన్ని వాకింగ్ ట్రాక్ కి క్రీడలకు ఉపయోగపడే విధంగా తయారు చేయడంపై నిర్వహణ బాధ్యతలు తీసుకున్న ఎన్ వి సత్యనారాయణ మిత్ర బృందాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాల ప్రాంగణం మొత్తం అభివృద్ధి చేసి ప్రాంగణంలోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం సహకరించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖులను ఆయన అభినందించారు. వీరితోపాటు ఎన్ వి సత్యనారాయణ, జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, అడబాల నారాయణమూర్తి, వర్దనపల్లి కాశీ, మారం వెంకటేశ్వరరావు, కాళ్ళ గోపి, గుండుమోగుల సురేష్, మైలవరపు పెదబాబు, అడ్డగర్ల సూరి, పైబోయిన వెంకటరామయ్య, అడబాల మురళి, చేపల రమేష్, బైనపాలెపు ముఖేష్ పలువురు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం



నర్సాపురం,మేజర్‌న్యూస్ :నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కోరుతూ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు పట్టణంలోని ఆయన నివాసంలో యర్రంశెట్టిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కూనపరెడ్డి వీర వేంకట విజయరం గారావు శుక్రవారం వినతి పత్రం అందించారు. మున్సిపాలిటీ డ్రైనేజీ మురుగునీరు, వ్యర్థాలను రుస్తుంబాద మురుగు కాలువలోకి మళ్ళించడం వల్ల, సారవ, దాళ్వా పంటలు ముంపునకు గురై గత ఆరేళ్లుగా ఉద్పదం లేదన్నారు. ఈ మురుగు కాలువ ఆక్రమణలకు గురవడం వల్ల, నీటి పారుదల జరగడం లేదన్నారు. మురుగు కాలువ ఆక్రమణలు తొలగించి, నర్సాపురం మున్సిపాలిటీ ప్రజల మురుగునీరు, వ్యర్థాలు మురుగు కాలువలో కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా రైతులు పండించే పంటను తీసుకువెళ్లేందుకు రుస్తుంబాద గ్రామంలోని మైలబత్తుల శ్రీనివాస్ ఇంటివద్ద నుంచి సెవెంత్ డే స్కూల్ వరకు పుంతగట్టు దారి అధ్వానంగా ఉందని, వెంటనే కొత్త రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి రైతులకు అందగా నిలవాలన్నారు. యర్రంశెట్టిపాలెం పంచాయతీ పితాని మెరక నుంచి మెడిది వారి మెరక వరకు 2019 సంవత్సరంలో రూ 2.42 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన చేశారే తప్ప ఇప్పటి వరకు ఆ రోడ్డు నిర్మాణ పనులు జరగలేదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే నాయకర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొ న్నారు.

## అభివృద్ధికి సహకరించండి

– సమస్యలుంటే నా దృష్టికితెండి – ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తెండి అభివృద్ధికి సహకరించండి అంటూ పాత్రికేయులకు విన్నవించిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. ప్రజల ప్రాణాలను బలికొంటున్న కల్తీ ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ ను, టెస్టింగ్ సాల్టును, కల్తీ నూనెల వినియోగాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్తీ పదార్థాలను, వాటి తయారీని తాడేపలి ్లగూడెంలో నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. కల్తీ పదార్థాల ఉత్పత్తులపై అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు. ఇంటి పన్ను, కులాయి పన్ను వరకు బకాయిలు ప్రజల సకాలంలో చెల్లించాలని సూచించారు.రూ.1 కోటి 25 లక్షలు వ్యయంతో ఇండోర్ స్టేడియం, రూ. 4 కోట్ల వ్యయంతో క్రికెట్ స్టేడియం నిర్మించనున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని ఎమ్మెల్యే కోరారు. త్వరలో పురపాలక సంఘ ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి అయితే 14,15వ ఆర్థిక సంఘం నిధులు పురపాలక సంఘాలకు నేరుగా చేరుతాయి అన్నారు. 10 కోట్లతో రోడ్ల అభివృద్ధి, కాల్వలో మురుగు నీరు కలవకుండా ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధిచేసి వదులుతాము న్నారు.100 గజాలలో ఇల్లు నిర్మించుకున్న వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయవద్దని, అధికారులు లంచాలు అడిగితే నిలదీయండి అని పేర్కొన్నారు. రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును వచ్చే ఏడాది వినియోగంలోకి వచ్చే విధంగా పనులు చేపడుతున్నా మన్నారు. మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ వద్ద లక్ష టన్నుల చెత్త ఉందని దీనిని ఎలా బయటకు పంపాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు వీటిని రీసైకిల్ చేసి శుద్ధి చేయాలంటే రూ. 15 కోట్లు ఖర్చు కాగలదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించడం ద్వారా ఈ ఊరికి అందరూ మేలు చేయ గలరు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, మున్సిపల్ ఇంజనీరు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# 22న ప్రపంచ జల దినోత్సవం

– ప్రతి పంచాయితీలో 3 నుంచి 5 పంట నీటికుంట పనులు గ్రౌండింగ్ చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం పల్లెపండుగ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంటనీటి కుంటలు నిర్మించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటికుంటలు జూన్ నెల చివరిలోగా నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నామన్నారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 5 వేల పంటనీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఇందులో ఇప్పటికే 2 వేల 389 పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్దేశించిన పంట నీటికుంటల నిర్మాణాలను జూన్ చివరినాటికి పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పంట నీటి కుంటల నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 850 గోకుల షెడ్డులు మంజూరు కాగా ఇప్పటికే 623 పూర్తయి మిగిలినవి పురోగతిలో ఉన్నాయన్నారు. పల్లె పండుగ కింద జిల్లాలో 162.33 కి.మీ. మేర సిసిరోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. పంచాయితీరాజ్ ద్వారా ఇంతవరకు 155.29 కిలోమీటర్ల మేర సిసి రోడ్ల నిర్మాణం పూర్తిచేశారన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా,జెడ్పి సిఇఓ కె.భీమేశ్వరరావు, డిపివో కె. అనురాధ, పంచాయితీరాజ్ ఎస్ఈ ఎం.వి. రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ ట్యాప్‌లు

– బధిరులకు టచ్ ఫోనులు కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ ట్యాప్ లు, బధిరులకు టచ్ ఫోనులు కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ జిల్లా మేనేజరు బి. రామ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా అర్హత కలిగిన బధిరులకు స్మార్ట్ ఫోన్లు, డిగ్రీ మొదటి సంవత్సరం ఆ పైన, ఐ.టి.ఐ., పాలిటెక్నిక్ లో విద్యనిభ్యశిస్తూ రోజూ కాలేజీకి వెళ్లి చదువుచున్న శారీరక, బధిర, అంధ విద్యార్ధినీ విధ్యార్ధులకు అందించేందుకు ల్యాప్ టాప్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. శారీరక, బధిర,అంధ విద్యార్ధినీ విద్యార్ధులకు ల్యాప్ టాప్స్ పొందేందుకు డిప్లొమా ఐ.టి.ఐ., పాలిటెక్నిక్, గ్రాడ్యుయేషన్ ఆపై తరగతులు రెగ్యులర్.గా చదువుచున్న విద్యార్ధులు అర్హులన్నారు. కుటుంబ సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు కలిగి, 40 శాతము ఆపై వైకల్య శాతం,వికలాంగుల హక్కుల చట్టము 2016లో నిర్దేశించిన అర్హత మేరకు జీవిత కాలయములో ఒకసారి మాత్రమే పొందేందుకు అర్హులన్నారు. అదే విధంగా బధిర విభిన్న ప్రతిభావంతులకు టచ్ ఫోను పొందేందుకు ఇంటర్ మీడియట్ పాసై , 18 సంవత్సరములు ఆపై వయస్సు గల బధిరులు మాత్రమే అర్హులన్నారు. సైగల బాష వచ్చి యుండి,కుటుంబ సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు కలిగి 40% శాతము ఆపై వైకల్య శాతం,వికలాంగుల హక్కుల చట్టము 2016లో నిర్దేశించిన అర్హత మేరకు జీవిత కాలయములో ఒకసారి మాత్రమే అర్హులన్నారు.

కావున, ఏలూరు జిల్లాలో గల అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ఈ కార్యాలయ వెబ్ సైట్ %ఘఘఘ.ఖజూ.ఖుంఝఝి.ఖజూ.గ్రశీజ.ఱఅ% నందు నమోదు చేసుకొని సంబంధిత ఆన్ లైన్ షీట్ తో మరియు ధ్రువ పత్రములతో ఈ కార్యాలయమునకు సమర్పించిన, వారి అర్హత ,నిబంధనల మేరకు పై ఉపకరణములు ఈ కార్యాలయము ద్వారా ఉచితముగా సరఫరా చేయబడునని తెలిపారు. ఈ విషయమై సందేహములు ఉన్నచో సమాచారము కొరకు కార్యాలయపు 08812-234146 టెలిఫోను నెంబరుకు కార్యాలయ పనిదినములలో సంప్రదించవచ్చన్నారు.


## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ ఏడి



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని సరిపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ అనిల్ కుమారి శుక్రవారంపంట పొలాలను పరిశీలించారు. రైతులు ముఖ్యంగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎటువంటి పురుగు మందులు పిచికారి చేయకూడదని అలా పిచికారి చేయడం వల్ల ఎక్కువగా తాలు గింజలు ఏర్పడతాయని తెలియజేశారు.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ శనివారం లోపు చేయించుకోవాలని, రైతు యూనిక్ ఐడి నెంబర్ అనగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ మార్చ్ 31వ తారీకు లోపు చేయించుకోవాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రూ.6200 కోట్లు విడుదల పట్ల ఎన్‌జిఓ నేతల హర్షం



ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక బకాయిలును కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు 1100 కోట్ల రూపాయలను గత జనవరిలో చెల్లించింది.శుక్రవారం నుంచి సుమారు 6200 కోట్ల రూపాయల ఆర్థిక బకాయిలు చెల్లింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతులు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్,కార్యదర్శి నెరుసు రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

గత ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు సుమారు 20వేల కోట్లు,అవి నేటితో 25వేల కోట్ల పైబడి ఉండటంతో ఆర్థిక భారాన్ని బేరీజు వేసుకుని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఇంకా ఉద్యోగ వర్గానికి రెండు విడతల సరెండర్ లీవు. సీపీఎస్ ఉద్యోగుల కు ప్రాన్ అకౌంట్లో జమ చేయాలని.రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జి.పి.ఎఫ్.ఆర్జిత సెలవు కు సంబంధించిన బకాయిలు.. పోలీసులు కు సరెండర్ లీవ్ నిధులు ను కూడా త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలును అంతకుముందు ఇవ్వవలసిన డిఎ బకాయిలు. ఉద్యోగుల జిపిసి అకౌంట్స్ లో జమ చేయాలని,కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పొందుపరిచిన 12 వ పిఆర్‌సి అమలు. ఆలస్యమయ్యే పక్షంలో తక్షణమే 29 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ని మంజూరు చేసి ఉద్యోగ వర్గాన్ని ఆదుకోవాలని చోడగిరి శ్రీనివాస్,నెరుసు రామారావు ఒక ప్రకటనలో కోరారు.

## పొగాకు బ్యారన్ దగ్గం : రూ.2.5 లక్షల నష్టం



**జీలుగుమిల్లి,,మేజర్ న్యూస్ :** పొగాకు బ్యారన్‌లో క్యూరింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి పొంద్రు అప్పన్నకి చెందిన పొగాకు దగ్గం అయింది. ఈ ప్రమాదంలో బ్యారన్‌లోని పొగాకుతో పాటు సామాగ్రి కూడ దగ్ధమైనట్లు బాధితుడి ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## పబ్లిక్ హెల్త్ మేస్త్రిగా కారుణ్య నియామకం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** కారుణ్య నియామకంలో భాగంగా బంటుమిల్లి కార్తికేయను పబ్లిక్ హెల్త్ మేస్త్రిగా నియామిస్తూ నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఉత్తర్వులు అందజేశారు. ఏలూరు నగరపాలక సంస్థలో బంటుమిల్లి మహేంద్ర శానిటరీ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ అనారోగ్య కారణంగా సర్వీసులో ఉంటుండగా మరణించారు. వారి కుమారుడు కార్తికేయను శానిటరీ మేస్త్రిగా నియామించారు. కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు నియామక ఉత్తర్వులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,కార్పొరేటర్లు ఉన్నారు..

## 31 మంది ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రేంజ్ పరిధిలో 31 మంది ఏఎస్ఐల నుండి ఎస్ఐలుగా,ఇద్దరు ఏఆర్ఎస్ఐల నుండి ఆర్ఎస్ఐ పదోన్నతులు కల్పించిన ఐజి జి.వి.జి అశోక్ కుమార్.ఈ సందర్భంగా ఐజీ జీవిజీ అశోక్ కుమార్ పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. పదోన్నతులు పొందిన సిబ్బందిని క్రింది జిల్లాలకు పోస్టింగ్ లు ఇవ్వడమైనది. అల్లూరి సీతారామరాజు జిల్లా 6 కాకినాడ జిల్లా 4 బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా–8 తూర్పు గోదావరి జిల్లా–8 ఏలూరు జిల్లా – 3 ఎన్.టి.ఆర్ జిల్లా – 2 ఏఆర్ ఎస్ఐ ల నుండి ఆర్ఎస్ఐ లకు పదోన్నతి ఇద్దరిని ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించబడింది. ఐజీ మాట్లాడుతూ పదోన్నతులు పొందడం అనేది అధికారుల క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పాటు ఉత్తమమైన సేవలందించిన అధికారులకు ఈ పదోన్నతులు లభించడం గర్వకారణమని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు మరింత ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయాలని ఐజీ సూచించారు.

## కాపుల రుణాల కోసం గడువు పెంచాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** నరసాపురంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడుని కలిసి ఓసి కులంలో రెడ్డి కమ్మ బ్రాహ్మణ కు 21 నుంచి60 ఏళ్ల వరకు కాపు బలిజ ఒంటరి 21 ఏళ్ల నుంచి 50 ఏళ్ల ఉన్న తేడా వివరించడం జరిగినది కాపు లోన్స్ రేపు లాస్ట్ చాలామంది అప్లై చేసుకోలేదు అందుకని డేట్ని పెంచమని కోరడం జరిగినది, అదేవిధంగా విదేశీ విద్య గురించి కూడా మాట్లాడటం జరిగినది వారు సానుకూలంగా స్పందించారు

ఈ కార్యక్రమంలో భారతీయ కాపు సేవా సమితి జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) జాతీయ మహిళా కన్వీనర్ వన్నెం రెడ్డి భవాని. పాలకొల్లు నియోజకవర్గం ఉపాధ్యక్షులు నేదునూరి నరసింహారావు క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుంకర గణేష్ పాల్గొని వినతిపత్రం ఇచ్చారు.

# ఎపి కోకో రైతుల సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎంపిక





**– అధ్యక్ష ,కార్యదర్శులుగా బొల్లు రామకృ ష్ణ, కె.శ్రీనివాస్**

**పెదవేగి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం కార్యవర్గం ఎంపిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. పెదవేగి మండలం విజయరాయిలో జరిగిన సమావేశంలో కోకో రైతుల సంఘం ఎంపిక జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా ఎస్.గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా బోళ్ల సుబ్బారావు (పశ్చిమగోదావరి) పానుగంటి అచ్యుతరామయ్య (ఏలూరు),ఉప్పుగంటి బాస్కరరావు (కోనసీమ). గుదిబండి రమేష్ రెడ్డి(ఏలూరు),మార్చి శ్రీనివాసరావు (తూర్పుగోదావరి)లను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా ఉప్పల కాశీ (తూర్పుగోదావరి),కొసరాజు రాధాకృ ప(ఏలూరు), కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్ (కోనసీమ), కోశాధికారిగా జాస్తి కాశీబాబు (ఏలూరు) తోపాటు మరో 35మందితో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు రామకృష్ణ, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో రైతుల సమస్యల్ పరిష్కారమే అజెండాగా సంఘం పనిచేస్తుందన్నారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న గింజల కొనుగోలు సమస్య విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని,పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం సందర్బంగా అవగాహన



**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం శుక్రవారం ప్రైమరీ హెల్త్ సెంటర్ పోతునూరు నందు ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా మెడికల్ ఆఫీసర్ డా.కృష్ణ చైతన్య పాల్గొన్నారు. అనంతరం డా. కృష్ణ చైతన్య మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అనేది జన్యుపరమైన పరిస్థితి, ఇక్కడ వ్యక్తులు అదనపు క్రోమోజోమ్‌తో జన్మించారు అన్నారు. చాలా మంది వ్యక్తులు తమ శరీరంలోని ప్రతి కణంలో 23 జతల క్రోమోజోమ్‌లను కలిగి ఉంటారు. డౌన్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చు, వారి ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడం ద్వారా, మానసిక, శారీరక స్థితిని పర్యవేక్షించడానికి, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ, కౌన్సెలింగ్ లేదా ప్రత్యేక విద్య వంటి సకాలంలో జోక్యం చేసుకోవడానికి ఆరోగ్య నిపుణులతో క్రమం తప్పకుండా తనిఖీలు చేయడం ద్వారా వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పెంపొదించడానికి దోహదపడుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిడిఆర్ సి కోఆర్డినేటర్ డి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ,ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, జి.ఎన్.ఏమ్. విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్‌లు,విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ సమస్యలు గురించి ఎస్పీకి తెలిపారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటా మని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్ ,జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం దోహదం






**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో 5 రోజులపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఎంపిక చేసిన న్యాయవాదులకు,సోషల్ వర్కర్లకు 2వ విడత నిర్వహించిన మధ్యవర్తుల శిక్షణా తరగతులను ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (యఫ్.ఏ.సి) ఎం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేసుల త్వరితగతిన పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఈ ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులలో తెలుసుకున్న మెళకువలతో,మరింత నైపుణ్యంతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కొన్ని కేసులలో అవగాహన లోపం రాజీ పడటం లేదని ఈ మధ్య వత్తులు సముచిత కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించవచ్చని సూచించారు, ఈ మధ్యవర్తిత్వము ద్వారా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన చట్టపరమైన షరతులతో రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పి.మంగకుమారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, జాతీయ న్యాయ అధికార సంస్థ,న్యూఢిల్లీ రిసోర్స్ పర్సన్స్ మిస్.సుదర్శన్ సుందర్, శ్రీ తంకచన్ ,తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రావు కాలనీలో విద్యుత్ వీడియోలో వాస్తవం లేదు

**– ఆకివీడు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్**

**ఆకివీడు,మేజర్ న్యూస్:** ఆకివీడు బాబు జగజ్జీవన్ రావు కాలనీలో నివాసం ఉంటున్నామని మూడు నెలల క్రితం ఆక్రమణలుగా గుర్తించి మా కాలనీలోని నివాసాలకు కరెంటు తొలగించడం జరిగిందని ప్రస్తుతం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నామని,కరెంటు లేక ఇబ్బంది పడుతున్నామని, వీధిలైట్లు కింద చదువుకోవడం జరుగుచున్నదని, దయచేసి కరెంటు ఇప్పించవలసిందిగా వైరల్ అవుతున్న విద్యార్థుల వీడియో పై ఆకివీడు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ వాస్తవ పరిస్థితులను నివేదిక ద్వారా వివరించడం జరిగింది.వాస్తవంగా రికార్డుల ప్రకారం జగజ్జీవన్ రావు కాలనీ అనేది లేదని, ఆ ప్రదేశంలో స్మశానవాటిక లేక అమృతరావు కాలనీగా రెవిన్యూ రికార్డులలో నమోదయి ఉందని, ఆ ఆ ప్రాంతం ఆక్రమణలకు గురి కావడం వలన గత నాలుగు నెలల క్రితం వారికి ముందుగా నోటీసులు జారీ చేసి ఆ ప్రాంతాన్ని కి విద్యుత్ ను నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. వీడియోలో మాట్లాడుతూ వైరల్ అవుతున్న విద్యార్థులు వాస్తవంగా ఆ ప్రాంతంలో నివాసం ఉండటం లేదని,వారు వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారని వారు ఉంటున్న ఇంటికి ఏ విధమైన విద్యుత్ అసౌకర్యం లేదని చదువుకోవడానికి ఇబ్బంది లేదని స్పష్టం చేస్తూ, వైరల్ అవుతున్న వీడియోను కొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం విద్యార్థులను అడ్డం పెట్టుకోవడంగా ఉందని స్పష్టం చేశారు.విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలిగిన జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావచ్చని ఆకువీడు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.

# 24 ,25వ తేదీలలో పని చేయనున్న బ్యాంకులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 24 ,25వ తేదీన యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. శుక్రవారం ఢిల్లీలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ,ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ,డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ,సెంట్రల్ లేబర్ కమిషన్ మధ్యన జరిగిన చర్చలు సఫలం కావడంతో జరగవలసిన సమ్మెను వాయిదా వేశారు.

ఈ నెల 24 ,25వ తేదీన అనగా సోమ,మంగళవారాలు బ్యాంకులు యధావిధిగా పనిచేస్తాయి. ఖాతాదారులు గమనించాలని కోరారు.

# అడవులను పరి రక్షించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యతను అడవుల సంరక్షణ విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యలను గూర్చి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అనే నినాదం గురించి వివరించారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ కిరణజన్య సంయోగ క్రియ గురించి కార్బన్ సింక్ అయిన అడవుల ప్రాముఖ్యతను గురించి వివరించారు వృక్ష శాస్త్ర అధ్యాపకులు టీవీఎస్ పద్మావతి మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యత గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గ్లోబల్ వార్మింగ్ గురించి వివరించి అడవులను పరిరక్షించవలసిన బాధ్యత అందరూ తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

# చదువు చారెడు ఫీజులు బారెడు

## ప్రైవేటు విద్యా ...ర్యాంకులు మిధ్య!..లక్షల్లో వసూళ్లు... విద్యా విధానానికి తూట్లు!

## ప్రచారం ఫుల్ చదువుల్లో అధ్వాన్నం ?..-తల్లిదండ్రుల బలహీనతే వారి పెట్టుబడి




**ఏలూరు ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు ఆగడాలు మితి మీరు పోతున్నాయి. విద్యార్థుల దగ్గర అనేక రకాలుగా ఫీజుల దోపిడీ చేస్తూ ప్రైవేటు విద్యాసంస్థలు రాబడిగా మార్చుకుంటున్నాయి. విడ్డూరం ఏమిటంటే కొన్ని విద్యాసంస్థల్లో ప్రతి నెల ఒక కాంపిటీషన్ పరీక్ష పెట్టి రూ.2వేల నుండి ఇంకా ఎక్కువగా ఫీజులు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో అటు స్కూలు ఫీజులు కట్టాలా? లేక రాత పరీక్షలకు ఫీజులు కట్టాలా? అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ఏలూరులోని ప్రైవేట్ పాఠశాలల్లో ఏ తరగతికి ఎంత ఫీజు చెల్లించాలో ఫీజులకు సంబంధించిన చార్ట్ ను ముద్రించి ప్రదర్శించాల్సి ఉంది. కానీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మాత్రం అలా చేయరు. వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు డిమాండ్ చేస్తున్నారు. ఏలూరులోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్ కె జీ చదివే విద్యార్థులకు 5 వేల నుండి 12 వేల వరకు ఆయా పాఠశాల సదుపాయాల మేరకు ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా. అనేక సదుపాయాలు కల్పిస్తామంటూ 30 వేల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. కనీస సదుపాయాలు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. ఏలూరు జిల్లాలో నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల యాజమాన్యాలు మొండి వైఖరిగా వ్యవహరిస్తున్న సరే విద్యాశాఖ అధికారులు మాత్రం మత్తునిద్రలో ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే ముందు తల్లిదండ్రుల బలహీనతలే వారు పెట్టుబడిగా చూసుకొని విద్యా విధానానికి తూట్లు పొడుస్తున్నారు.ఆకాశంలో ప్రచారాలను చేసి భారీగా వసూళ్లు చేస్తున్నారు సరే కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల చదువులు మాత్రం అంతంతగానే ఉన్నాయి. పరీక్షలు వచ్చేముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఫెయిల్ అయితే మాత్రం విద్యాసంస్థల యాజమాన్యం నీ ప్రశ్నిస్తారన్న నేపథ్యంలో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసి బట్టి పట్టించి ఏదో విధంగా పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలాగా చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా జిల్లాలోనే ప్రథమ స్థానాలు వస్తుంటే భారీగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలు మాత్రం వచ్చేది పదుల ర్యాంకులే. గత కొన్ని ఏళ్లుగా ప్రైవేట్ పాఠశాలలు ఇదే తీరుఅనుసరిస్తున్నాయని పలువురువిద్యార్థులతల్లిదండ్రులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించటమే ఎన్డీఏ లక్ష్యం

**- లంకలకోడేరు గ్రామంలో మంచినీటి పథకాలకు రూ.2.50 కోట్లు- అభివృద్ధి పనులకు శ్రీకారం**
**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం త్రాగునీటి వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని,ఎన్డీఏ ప్రభుత్వం మంచినీటి పథకాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి రామానాయుడు అన్నారు. శుక్రవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు,చినపేటలో రూ 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు భూమిపూజలు, శిలాఫలకాన్ని మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్‌కు ప్రభుత్వం వాటా చెల్లించక లేకపోవుట వలన రాష్ట్రంలో మంచినీటి పథకాలకు నిధులు లేక రక్షిత మంచినీటిని ప్రజలకు అందించ లేకపోయారన్నారు. 2013 నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో రాత్రి 11 గంటలకు లంకలకోడేరు చెరువును ప్లాడ్ లైట్లతో చూపించడం జరిగింది అన్నారు.

12 అడుగుల లోతున కిక్కిస పేరుకు పోయిందని, సుమారు 20 గ్రామాలకు మంచినీటి సరఫరా అవుతుందని తెలియ జేశామన్నారు. 2014 లో 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు అభివృద్ధి చేశామన్నారు. కొంతకాలం తర్వాత మెయింటెన్స్ లేక నిధులు లేక 20 గ్రామాలు సరఫరా అటు నుంచి కనీసం లంకలకోడేరు గ్రామానికి మంచినీటినికి ఇబ్బందులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో కుళాయి నీళ్లు మొక్కలకు, కల్లాపుకు పనికి వచ్చేవని,అన్నం వద్దుకోవడానికి వాడితే బియ్యం రంగు మారేదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీటిని రెండు పుటలూ పుష్కలంగా అందిస్తా మన్నారు.రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను, అసలు, వడ్డీలు కడుతూ పేదవారిమీదభారం పడకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఒకేసారి పెంచిన పెన్షన్లు పంపిణీ,అన్నా క్యాంటీన్లు, దీపం-2 పథకం ద్వారా మహిళలకు



మూడు గ్యాసు సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు.మేనాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20వేల రూపాయల ఆర్థిక సాయం, వచ్చే విద్యా సంవత్సరం లోపుగా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున అమలు చేస్తామన్నారు. విద్యా సంవత్సరంలోపుగా 16500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని, విద్యా,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మంత్రి రామానాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డాక్టరు జి.గీతాబాయి, తహశీల్దార వై.దుర్గాకిషోర్,యంపిడివో యన్.యన్.ఉమా మహేశ్వర రావు,డిఇ పి.శ్రీనివాస రావు, ఈవోపిఆర్డి టి.మూర్తిబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజని, నాయకులు కోడి విజయ భాస్కర్, ఉన్నమట్ల కబర్ధి, పాముల రజనీకుమార్, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, పెనుమత్స రామబద్ధిరాజు,అందే కోటివీరభద్ర రావు,నల్లమోతు సత్య వరప్రసాదు, తాళ్ళూరి విజయలక్ష్మి, తాళ్ళూరి ప్రకాశరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.4కోట్ల 18 లక్షలకు మాధవాయిపాలెం ఫెర్రీ వేలం



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**నరసాపురం, సఖినేటిపల్లి మండల పరిషత్తుల ఆధీనంలోని మాధవాయిపాలెం ఫెర్రీ ని శుక్రవారం షీల్డ్ టెండర్, బహిరంగ వేలం పద్ధతిలో పాట నిర్వహించారు. ప్రభుత్వ పాట ధర 3 కోట్ల 13 లక్షల రెండు రూపాయలుగా నిర్ణయించగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టేకు చెట్టు పాలెం కు చెందిన శ్రీ విఘ్నేశ్వర క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ 4 కోట్ల 18 లక్షల 18 వేల 959 రూపాయలకు పాట దక్కించుకున్నది. మొత్తం ఏడు సొసైటీలు, వ్యక్తిగతంగా మరొక వ్యక్తి ఈ పాటలో పాల్గొన్నారు. పాటలో పాల్గొన్న8 మందిలో శ్రీ విఙ్ఞేశ్వర లేబర్ సొసైటీ అధిక ధరకు పాడటంతో 2025- 26 సంవత్సరాల కు పన్నులు వసూలు చేసేందుకు అవకాశం కల్పించినట్లు నర్సాపురం ఎంపీపీ మైలబత్తుల సోనీ ప్రకటించారు. రెండు జిల్లాల అధికారులు, సమన్వయ కమిటీ, జిల్లా పరిషత్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ పాట జరిగింది. ఈ కార్యక్రమంలో సఖినేటిపల్లి ఎంపీపీ మల్లికార్జున రావు, నరసాపురం, సఖినేటిపల్లి ఎంపీడీవోలు జీవీ ఎస్ రామకృష్ణంరాజు, సూర్యనారాయణ, నర్సాపురం అమలాపురం డిఎల్ పి ఓలు జ్యోతిర్మయి, బొజ్జు రాజు, జడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ, అన్నపూర్ణ,జిల్లా పరిషత్ ప్రతినిధులు భవాని, హరికృష్ణ, మండల పరిషత్ పర్యవేక్షకులు వీరభద్ర రావు, సీనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు పి 4సర్వే - కమిషనర్ అంజయ్య



**నర్సాపురం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వంపి 4 సర్వే ప్రారంభించిందని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య అన్నారు. శుక్రవారం 1.2.3.4.5. 6.7.8.9.14.15 వార్డులలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం ప్రారంభించింది అన్నారు. ప్రవాస ఆంధ్రుల సంపన్న కుటుంబాలు రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20% కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, ప్రగతి వైపు నడిపించేందుకు మొదలు పెట్టారు అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యక్షంగా దత్తత తీసుకుని వారికి మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలను కల్పించే మార్గాలను ఏర్పాటు చేసి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుంది అన్నారు. పొన్నల నాగబాబు, తిరుమణి శశిదేవి,కోటిపల్లి సురేష్, పతివాడ మార్కండేయులు, కోరాడు పాపారావు,కొల్లు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు



**- 7 మద్యం సీసాలు స్వాధీనం**

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రోహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు శుక్రవారం నిర్వహించిన దాడులలో ఆచంట మండలం, ఆచంట గ్రామంలోలో ఎస్ సుబ్బారావు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7మద్యంబాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు.ఈదాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.